అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
గురువారం 01 ఆగష్టు 2024 పేజీలు : 04

# ముఖ్యమంత్రి పాల్గొనే సభ గ్రామ సభ..!

- అభిమానులు వచ్చి ఇబ్బంది పడకండి..!
- మండల కేంద్రంలోని లేదా ఇళ్లలోనే వీక్షించండి..!
- ఎమ్మెల్యే రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి విజ్ఞప్తి



హెలీపాడ్ స్థలాన్ని పరిశీలిస్తున్న మంత్రి సవిత, ఎమ్మెల్యేలు సురేంద్రబాబు, ఎంఎస్.రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి

**మడకశిర టౌన్, జులై 31 ప్రభాతవార్త**

నారా చంద్రబాబునాయుడు రాష్ట్రంలోనే కుప్పం, మంగళగిరి మినహాయించి తొలిసారిగా మడకశిర నియోజకవర్గానికి విచ్చేస్తున్న సందర్భంగా ముఖ్యమంత్రికి ప్రత్యేకంగా ఎమ్మెల్యే రాజు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా గుండుమల గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరులతో మంత్రి సవిత, ఎమ్మెల్యేలు రాజు, అమిలినేని సురేంద్రబాబు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామిలు మాట్లాడుతూ.. చంద్రబాబు నాయుడు పాల్గొంటున్న సభ కేవలం గ్రామ సభ అది రచ్చబండ లాంటిది కేవలం గ్రామస్తులతో మాత్రమే మ ఉఖాముఖిగా చర్చించునున్న నేపథ్యంలో దూర ప్రాంతాల నుంచి అభిమానులు తరలివచ్చి ఇక్కడ ఇబ్బంది పడకూడదని ఉన్నచోటనే వీక్షించడానికి ప్రయత్నించాలని ఆయన చేతులెత్తి ప్రజల్ని, అభిమానుల్ని వేడుకొన్నారు. పరిమితి సభ కాబట్టి ప్రజా సమస్యలు తెలుసుకోవడనాఇకి అవకాశం ఉంటుందని కావున గ్రామస్తుతో మమేకం కావడానికి ఇది ఎంతగానో ఉపయోగపడుతుంది, కావున ముఖ్యమంత్రి అభిమానులు నాయకులు, కార్యకర్తలు జిల్లాలోని నేతలు అందరూ కూడా ఎక్కడి వారు అక్కడు ఉండి వీక్షించాలి తప్ప ఈ గ్రామానికి విచ్చేయరాదని ఇక్కడ ఇబ్బంది ఏర్పడుతుంది అంటూ సవినయంగా ఆయన చేతెలెత్తి వేడుకొన్నారు. ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ ఎస్పీ స్థానిక మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి గ్రామస్తులు అందరూ కలిసి రాత్రి పగలు కష్టపడి ఇక్కడ ఏర్పాట్లను పూర్తిస్థాయిలో చేయడం జరిగిందన్నారు. చంద్రబాబునాయుడు వృద్ధులకు పెన్షన్ కార్యక్రమంలోపాల్గొని అనంతరం ప్రజా వేదిక కార్యక్రమంలో పాల్గొంటారు అన్నారు. నియోజకవర్గప్రజలందరూ మీ మీ మండలాల్లో పట్టణాల్లో ఎల్ఇడి టీవల ద్వారా ముఖ్యమంత్రి కార్యక్రమాన్ని చూడవచ్చని నియోజకవర్గ ప్రజలకు కార్యకర్తలకు నాయకులకు ఆయన సూచించారు. మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి మాట్లాడుతూ.. నారా చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి అయిన వెంటనే మన ఉమ్మడి జిల్లాకు మన మడకశిర నియోజకవర్గానికి మొదటిసారిగా వస్తున్నారని మా నియోజకవర్గంలో ప్రజలందరూ చంద్రన్న పండుగలు జరుపుకుంటున్నారని ఆయన తెలిపారు. నియోజకవర్గంలో నాయకులు, కార్యకర్తలు ప్రజలందరూ మీమీ మండల పట్టణ ప్రాంతాల్లో ఎల్ఇడి టీవల ద్వారా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కార్యక్రమం చూడాలని ఆయన కోరారు. ముఖ్యమంత్రి హంగు ఆర్భాటాలతో మీటింగ్ కార్యక్రమాలు ఉండకూడదని ఒక వినూత్న కార్యక్రమానికి ముఖ్యమంత్రి శ్రీకారం చుట్టారన్నారు. అనంతరం మంత్రి సవిత, ఎమ్మెల్యేలు రాజు, అమిలినేని సురేంద్రబాబు హెలిప్యాడ్ స్థలాన్ని పరిశీలించి ప్రజావేదిక కార్యక్రమాన్ని అది జిల్లా అధికారులతో అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సంయుక్త కార్యదర్శి శ్రీనివాస మూర్తి, మాజీ సర్పంచు చంద్రప్ప కాంట్రాక్టర్ జయప్ప అధికారులు పాల్గొన్నారు.

# సాదాసీదాగా చంద్రబాబు పర్యటన

- నేడే గుండుమలకు రాక
- ప్రజా వేదికలో పింఛన్ దారులతో ముఖాముఖి
- కరియమ్మ దేవి ఆలయం సందర్శన
- ఎలాంటి ఆర్భాటం లేకుండా సీఎం సభ
- బహిరంగ సభ నిల్..!

**అనంతపురం, జులై 31 ప్రభాతవార్త బ్యూరో**

రాష్ట్రముఖ్య మంత్రి నారా చంద్రబాబునాయుడు గురువారం శ్రీ సత్యసాయి జిల్లా మడకశిర నియోజకవర్గం గుండుమల గ్రామానికి వస్తున్నారు. వృద్ధులకు పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని అక్కడ ఏర్పాటు చేసే ప్రజా వేదికలో వృద్ధులతో ముచ్చటించనున్నారు. గుండుమలలోని కరియమ్మ దేవాలయాన్ని కూడా సందర్శించనున్నారు. టీడీపీ సీనియర్‌నేత మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి స్వగ్రామమైన గుండుమల గ్రామానికి సీఎం చంద్రబాబు కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఉమ్మడి అనంతపురం జిల్లాకు కొత్తగా సీఎం అయిన తర్వాత మొదటిసారి వస్తున్నారు. గతానికి బిన్నంగా సాదాసీదాగా సీఎం కార్యక్రమాన్ని నిర్వహిస్తుండటం విశేషం. ఎలాంటి ఆర్భాటాలు వద్దని ప్లెక్సీలు కూడా వద్దని ప్రజా వేదికకు తక్కువ సంఖ్యలో హాజరయ్యే విధంగా చూడాలని సీఎం కార్యాలయం ముఖ్యులు చెప్పినట్లు తెలిసింది. ఎలాంటి సమస్యలు లేకుండా ప్రశాంతమైన వాతావరణంలో సీఎం కార్యక్రమాన్ని నిర్వహజంచేందుకు గుండుమల గ్రామాన్ని ఎంపిక చేశారు. సీఎం కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్.రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి తదితర నాయకులు సన్నాహాలు చేస్తున్నారు. శ్రీ సత్యసాయి జిల్లా చేతన్, జిల్లా ఎస్పీ రత్న నేతృత్వంలో అధికార యంత్రాంగం కూడా ముఖ్యమంత్రి కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గురువారం ఉదయం 10:30 గంటలకు ప్రత్యేక హెలీక్యాప్టర్‌లో నంద్యాల జిల్లాలోని శ్రీశైలం చేరుకుని శ్రీశైలం దేవస్థానంలో మల్లికార్జున స్వామిని దర్శనం చేసుకున్నారు. ఆ తర్వాత శ్రీశైలం డ్యాంను పరిశీలించి అక్కడే జలహారతి కార్యక్రమంలో పాల్గొంటారు. అదే సమయంలో అధికారులు టిబి డ్యాం వద్ద ఏర్పాటు చేసిన ప్రజా వేదికలో పాల్గొని వృద్ధులకు పింఛన్లు పంపిణీ చేసి అక్కడ కొద్దిసేపు ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొంటారు. మధ్యాహ్నం 12:30 గంటల వరకు శ్రీశైలం వద్ద వివిధ కార్యక్రమాల్లో పాల్గొని మధ్యాహ్నం 1:45గంటలకు శ్రీ సత్యసాయి జిల్లా మడకశిర మండలం గుండుమల గ్రామానికి ముఖ్యమంత్రి చేరుకుంటారు. 2:30 గంటల ప్రాంతంలో ఎన్టీఆర్ భరోసా కార్యక్రమం కింద లబ్దిదారులకు పింఛన్లు పంపిణీ చేసి ప్రజా వేదిక కార్యక్రమంలో ముఖాముఖి నిర్వహిస్తారు. ఆ తర్వాత 3:20గంటలకు మడకశిరలోని ప్రముఖ దేవాలయం కరియమ్మ దేవి ఆలయాన్ని సీఎం చంద్రబాబు సందర్శించి దర్శనం చేసుకుంటారు. సాయంత్రం 4:35 గంటలకు మడకశిర నుంచి హెలీక్యాప్టర్‌లో పుట్టపర్తికి వచ్చి సాయంత్రం 5 గంటల ప్రాంతంలో ప్రత్యేక విమానంలో బయల్దేరి వెళ్తారు. ఇదిలా ఉండగా ఉమ్మడి అనంతపురం జిల్లాకు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మొదటిసారి వస్తుండటంతో పలువురు ప్రజా ప్రతినిధులు తమతమ నియోజకవర్గాలకు సంబంధించి విజ్ఞప్తులు అందజేయాలని సీఎం దృష్టికి తీసుకెళ్లాలని యోచిస్తున్నారు. ఇదే సమయంలో ఉమ్మడి అనంతపురంజిలా ్లకు సంబంధించి ప్రధాన సమస్యలు ఎన్నో ఉన్నాయి. హంద్రీనీవా సుజల స్రవంతి పథకం ప్రధాన కాలువ వెడల్పు, హంద్రీనీవా కింద మడకశిర ప్రాంతం వరకు నీరు తీసుకెళ్లేందుకు కాలువ పనులు పూర్తి ఇతర నియోజకవర్గాల్లో హంద్రీనీవా కాలువ పనులు కళ్యాణదుర్గం, రాయదుర్గం నియోజకవర్గాలకు సంబంధించి బైరావాని తిప్ప ప్రాజెక్టు చేపట్టే విషయం, రాప్తాడు నియోజకవర్గానికి సంబంధించి పేరూరు ప్రాజెక్టును చేపట్టే విషయం, ఈ విధంగా సాగునీటి సమస్యతోపాటు జిల్లాకు సంబంధించి వివిధ అభివృద్ధి పనులపై రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఏ విధంగా స్పందిస్తాడా అని ప్రజలు ఆశతో ఎదురు చూస్తున్నారు. ఉమ్మడి అనంతపురం జిల్లాకు సంబంధించి కోరికల అనంతం నెరవేరేది ఎప్పుడో అన్నది చర్చనీయాంశంగా మారింది.



# ప్రజల వద్దకే పాలన అంటున్న ఎమ్మెల్యే దగ్గుపాటి

- నేరుగా కాలనీలకు వెళ్లి సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే
- రాజీవ్ కాలనీలోని సచివాలయం వేదికగా ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరణ
- డ్రైనేజీ, చెత్త, తాగునీరు, డంపింగ్ యార్డు సమస్యలపై వినతులు
- సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులకు ఆదేశాలు
- డంపింగ్ యార్డు సమస్యకు త్వరలో పరిష్కారం చూపిస్తామన్న ఎమ్మెల్యే
- ఏ సమస్య ఉన్నా తనతో నేరుగా చెప్పవచ్చన్న ఎమ్మెల్యే దగ్గుపాటి



కాలనీలో పర్యటిస్తున్న ఎమ్మెల్యే

**అనంతపురం అర్బన్, జులై 31 ప్రభాతవార్త**

అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ వనూత్నంగా ముందుకు వెళ్తున్నారు. ప్రతిరోజు తన వద్దకు వచ్చి ప్రజల సమస్యలు చెబుతున్న నేపథ్యంలో.. ఆయన నేరుగా ప్రజల వద్దకు వెళ్లి సమస్యలు తెలుసుకోవాలని నిర్ణయించుకున్నారు. ఇందులో భాగంగా పలు కాలనీలకు ఆయన స్వయంగా సచివాలయాలు తనిఖీలు చేపడుతున్నారు. అలాగే సచివాలయం వేదికగా ఫిర్యాదులు కూడా స్వీకరిస్తున్నారు.

తాజాగా బుధవారం రోజు రాజీవ్ కాలనీ పంచాయితీలో ఆయన ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఫిర్యాదులు స్వీకరించారు. కాలనీకి చెందిన పలువురు మహిళలు ఇతరులు వచ్చి తమ సమస్యలు చెప్పుకున్నారు. ముఖ్యంగా డ్రైనేజీ, తాగునీరు, చెత్త వంటి సమస్యల గురించి ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. అలాగే డంపింగ్ యార్డు సమస్య ఎక్కువగా ఉందని వివరించారు. ప్రతి ఒక్కరితో ఆయన నేరుగా మాట్లాడి సమస్యలు త ఎలుసుకున్నారు. సమస్యలపై తక్షణమే చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ప్రజా సమస్యల పరిష్కారంలో ఎక్కడ నిర్లక్ష్యం వహించ వద్దని అధికారులకు సిబ్బందికి సూచించారు. మరోకవైపు డంపింగ్ యార్డు సమస్యకు త్వరలోనే పరిష్కారం చూపిస్తామని ఆయన హామీ ఇచ్చారు. ప్రజలు ఏదైనా సమస్యలు ఉంటే నేరుగా తన వద్దకి వచ్చి చెప్పుకోవచ్చుని, ఎవరు సంశయించాల్సిన అవసరం లేదని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ స్పష్టం చేశారు.



అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే దగ్గుపాటి

# వ్యవసాయ పరికరాలను సద్వినియోగం చేసుకోండి

- ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి.



వ్యవసాయ పరికరాలను రైతులకు అందజేస్తున్న పుట్టపర్తి ఎమ్మెల్యే

**పుట్టపర్తి రూరల్ జులై 31 ప్రభాతవార్త**

ప్రభుతం అందించే వ్యవసాయ పరికరాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి పేర్కొన్నారు. ఆమె బుధవారం పుట్టపర్తి మండల పరిధిలోని పెడపల్లి గ్రామంలో ఎస్సి కాలనిలోని రైతులకు వ్యవసాయ పరికరాలను అందజేశారు ఈ సందర్భంగా ఎస్సి కాలనీ అంబేత్కర్ భవన్‌లో రైతులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ సంక్షేమ పథకాలను ప్రజలకు అందించాలన్నది ప్రభుత్వ లక్ష్యమని అందులో భాగంగా పెడపల్లి పంచాయతీలోని 46 మంది ఎస్సి కుటుంబాలకు చెందిన రైతులకు సుమారు నాలుగు లక్ష్యల 60 వేల విలువ చేసే వ్యవసాయ పరికరాలను అందించామని, వీటిని సద్వినియోగం చేసుకొవాలని ఆమె కోరారు. అనంతరం పల్లె రఘునాథ్‌రెడ్డి మాట్లాడుతూ పేదలకు సంక్షేమ పథకాలు అందాలన్నదే టిడిపి ప్రభుత్వం ముఖ్య ఉద్దేశ్యమని వీటిని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకొవాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా ఎస్సి కాలనీకి చెందిన స్టేట్ ఎస్సి సెల్ నాయకుడు రంగప్ప మాజి మంత్రిని తమకు ముందస్తు సమాచారం ఇవ్వకుండా కాలనీలో సమావేశం నిర్వహించడం సబబు కాదని ప్రశ్నించారు.

దానికి మాజి మంత్రి కలగజేసుకుని భవిష్యత్తులో ఇలాంటి సమస్యలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో నాగేశ్వర్‌రెడ్డి, మండల కన్వీనర్ విజయ్‌కుమార్, మాజి సర్పంచ్ శ్రీరామ్ నాయక్, శ్రీరామిరెడ్డి, పుల్లప్ప, బొమ్మయ్య, శివప్ప, కుళ్లాయప్ప, ఎస్సి నాయకులు రంగప్ప, రైతులు ఎస్సి కాలనీవాసులు పాల్గొన్నారు.

## సర్వజన ఆసుపత్రిలో

# విశ్రాంతి దామం ఏర్పాటు చేయాలి

- రోగులకు మెరుగైన వైద్యసేవలు అందించాలి - జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్



ఆసుపత్రిలో వార్డును పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్



వైద్యులతో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్



పరిసరాలను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్

**అనంతపురం కలెక్టరేట్, జూలై 31 ప్రభాతవార్త**

ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో విశ్రాంతి దామం ఏర్పాటుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ తెలిపారు. బుధవారం అనంతపురం నగరంలోని ప్రభుత్వ సర్వజన వైద్యశాలను జిల్లా కలెక్టర్ సమగ్రంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని చికిత్స విభాగం, గైనిక్ విభాగం, ఇన్‌పేషెంట్, అవుట్‌పేషెంట్, శస్త్రశాల, జిల్లా క్షయవ్యాధి నివారణ కేంద్రం, మార్చురి, ఎమర్జెన్సీ డిపార్ట్‌మెంట్, పల్మనరీ విభాగం, ధర్మశాల, కాలిన రోగుల వైద్యవిభాగం, ఖైదీల వార్డు, మానసిక జబ్బుల విభాగం, ప్రభుత్వ మెడికల్ కళాశాల, పిజి హాస్టళ్లు, తదితర అన్ని విభాగాలను, వార్డులను కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కొన్ని రోజుల క్రితం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిని సందర్శించడం జరిగిందని అప్పుడు రోగుల కుటుంబాలకు విశ్రాంతి దామం అవసరం వుందని గుర్తించామన్నారు. ప్రభుత్వ సర్వజన వైద్యశాల మెడికల్ కళాశాల కావడంతో ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించాలన్నారు. మెడికల్ ఎడ్యుకేషన్ వైపు దృష్టి సారించాల్సి వుందన్నారు. ప్రభుత్వం నుండి ఈ రెండు రకాల ప్రాజెక్టులు మంజూరవుతాయన్నారు. సిఎల్ఆర్ యాక్టివిటీల కింద ఎవరైనా నిధులను ఇస్తే ఆసుపత్రి డెవలప్‌మెంట్ సొసైటీ కింద ఆయా ప్రాజెక్టు పనులను చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఆసుపత్రిలోని అన్ని విభాగాల వద్ద ఏవేవి మౌళిక సదుపాయాలు వున్నాయి. సదుపాయాల కల్పనపై క్షుణ్ణంగా పరిశీలన చేయాల్సిన అవసరం వుందన్నారు. ఈ విషయమై ఆసుపత్రి సూపరింటెండెంట్, మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్, నర్సింగ్ సూపరింటెండెంట్‌లతో అన్ని వివరాలు ఆరా తీస్తున్నామని కలెక్టర్ తెలియచేశారు. ఈ కార్యక్రమంలో సర్వజన వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ వెంకటేశ్వరరావు, మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ మాణిక్యరావు, సిఎస్ఆర్ఎంలు పదమజ, శివకుమార్, ఏపిఎంఎస్ఐడిసి ఇఇ చంద్రశేఖర్, డిఇలు శ్రీనివాస్‌నాయుడు, గోపాలకృష్ణ, వైద్యశాఖ ప్రోగ్రాం అధికారి డాక్టర్ సుజాత, పలువురు పిహెచ్‌డిలు, డాక్టర్లు, తదితరులు పాల్గొన్నారు.

## పెన్షన్ల పంపిణీలో అలసత్యం ప్రదర్శిస్తే

# తగిన చర్యలు తీసుకుంటాం

**అనంతపురం కల్టెరేట్, జూలై 31 ప్రభాతవార్త**

ఆగస్టు 1వతేదీన ఉదయం 6 గంటల నుండి ఎన్‌టిఆర్ భరోసా పథకం కింద పెన్షన్ల పంపిణీ మొదలు కావాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం అనంతపురం నగరంలోని జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ఎన్‌టిఆర్ భరోసా పథకం కింద పెన్షన్ల పంపిణీ గురించి డిఆర్‌డిఎ పిడి, డిపిఒ, ఆర్డీఒలు, ఎల్‌డిఎం, బ్యాంకు అధికారులు, ఎంపిడిఒలు, ఏపిఎంలు, మున్సిపల్ కమీషనర్లు, తదితరులతో వీడియోకాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్‌టిఆర్ భరోసా పథకం కింద పెన్షన్ల పంపిణీ అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టాలని ఆదేశించారు. పెన్షన్ల పంపిణీ కోసం బయోమెట్రిక్ డివైజ్, యాప్‌లో ఎక్కడ ఇబ్బందులు లేకుండా చూసుకోవాలన్నారు. పెన్షన్ల పంపిణీ విషయంలో అలసత్వం ప్రదర్శిస్తే వారిపై వెంటనే తగిన చర్యలు తీసుకుంటామన్నారు. పెన్షన్ల కోసం బ్యాంకుల నుండి నగదు విత్‌డ్రా వెంటనే పూర్తి చేసుని పాయింట్ పర్సన్‌లకు అందించాలన్నారు. బ్యాంకు నుండి ఎంత మొత్తంలో నగదు విత్‌డ్రా చేసినది ఈ రోజు సాయంత్రానికి నివేదిక సమర్పించాలన్నారు. పెన్షన్ల పంపిణీలో ప్రజాప్రతినిధులు పాల్గొని కార్యక్రమాన్ని తెలుసుకుని వారితో సమన్వయంతో కార్యక్రమాన్ని సజావుగా జరిగే విధంగా చూడాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్‌కుమార్‌ప్రసాద్ ఆగస్టు 1వతేదీనే మొదటి రోజు వంద శాతం పెన్షన్ల పంపిణీ పూర్తి చేయాలని ఆదేశించడం జరిగిందని ఇందుకు అనుగుణంగా అధికారులు పనిచేయాలని సూచించారు. ఎవరైనా అనారోగ్యంతో ఆసుపత్రిలో వుంటే వారికి అక్కడికే వెళ్లి పెన్షన్లు అందించాలని ఆదేశించారు. క్షేత్రస్థాయిలో రేషన్ పంపిణీ విషయమై స్టాక్ మూమెంట్‌లో కూడా ఎలాంటి ఇబ్బంది లేకుండా సక్రమంగా నిర్వహించాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ వీడియోకాన్ఫరెన్స్‌లో డిపిఒ ప్రభాకర్‌రావు, డిఆర్‌డిఎ పిడి ఓబులమ్మ, ఆర్డీఒలు, ఎంపిడిఒలు, ఎల్‌డిఎం, బ్యాంకు అధికారులు, ఏపిఎంలు, మున్సిపల్ కమీషనర్లు, వివిధ శాఖల జిల్లా అధికారులు, ఇతర క్షేత్రస్థాయి అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

# ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోండి

- జిల్లా ఎస్పీ కెవి.మురళీకృష్ణ - పదవీ విరమణ పొందిన ఎస్సై దంపతులకు జిల్లాఎస్పీ చేతుల మీదుగా సన్మానం



పదవి విరమణ పొందిన ఎస్సై దంపతులను సన్మానిస్తున్న దృశ్యం

**అనంతపురం, జులై 31 ప్రభాతవార్త ప్రతినిధి**

పదవీ విరమణ పొందాక శేష జీవితాన్ని మంచి ఆరోగ్యంతో సుఖంగా గడపాలని జిల్లా ఎస్పీ కెవి.మురళీకృష్ణ ఆకాంక్షించారు. జిల్లాలో పని చేస్తున్న ఎస్సై నాగరాజు పదవీ విరమణ పొందారు. స్థానిక పోలీస్‌కాన్ఫరెన్స్ హాల్‌లో ఎస్సై దపంతులకు ఎస్పీ చేతులు మీదుగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగాఎస్పీ మాట్లాడుతూ.. సమాజం కోసం సుమారు మూడు నుంచి నాలుగు దశాబ్దాలు పాటు సేవలందించి జీవితాలను పునీతం చేసుకున్నారన్నారు. విధి నిర్వహణలో ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొని ఉద్యోగ బాధ్యతలను విజయవంతంగా ముగించడం ముదావహమన్నారు. అనంతరం పదవీ విరమణ పొందిన ఎస్సై దంపతులకు సన్మానంచేశారు. పూలమాలలు వేసి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో సెబ్ సిఐ ఇందిర, ఆర్ఐ మధు, జిల్లా పోలీసు కార్యాలయం పరిపాలన అధికారి శంకర్, జిల్లా పోలీసు అధికారులసంఘం అడహాక్ కమిటీ సభ్యులు సాకే త్రిలోక్‌నాథ్, సుధాకర్‌రెడ్డి, తేజ్‌పాల్, లక్ష్మీనారాయణ, సూపరింటెండెంట్లు ప్రసాద్, సావిత్రి, ఎస్పీ సిసి ఆంజనేయ ప్రసాద్, పదవీ విరమణ పొందిన ఎస్సై కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## 16 వార్డును సందర్శించిన కమిషనర్



వార్డును సందర్శిస్తున్న కమిషనర్ తదితరులు

**కళ్యాణదుర్గం టౌన్, జూలై 31 ప్రభాతవార్త**

కళ్యాణదుర్గం మున్సిపాలిటీలో ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు ఆదేశాల మేరకు మున్సిపల్ కమిషనర్, తెలుగుదేశ పార్టీ నాయకులు 16వ వార్డు సందర్శన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా డ్రైనేజీ సమస్యలు, మంచి నీళ్ల సమస్యలు ఇతరాత్ర సమస్యలను వార్డులోని ప్రజలను అడిగి తెలుసుకుని పరిష్కారం దిశగా అడుగులు వేస్తామని వారికి హామీలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ వైపి.రమేష్, వార్డు కౌన్సిలర్ అచ్చుపల్లిఅనితతిప్పేస్వామి,కౌన్సిలర్ తలారిసోములు పాల్గొన్నారు.

## మా భూమి మాకు ఇప్పించండి.. భూ హక్కు దారుడు

**- దళిత భూమిని ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోండి - దళిత సంఘాల నేతలు**

**శెట్టూరు, జూలై 31 ప్రభాతవార్త**



భూమి హక్కు పత్రాలను చూపిస్తున్న లబ్దిదారుడు

మండలంలోని లక్ష్మంపల్లి గ్రామ పంచాయితీలో బుధవారం దళిత ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు తెలియజేస్తూ..దళిత సర్పంచు పూజారి చిట్టెమ్మ వాళ్ల కుటుంబంపై అగ్రవర్ణాలకు చెందిన రామకృష్ణారెడ్డి అనే వ్యక్తి దళితులకు చెందిన వన్నూరుస్వామి అనే రైతు కొన్నటువంటి భూమిని కొని రిజిస్ట్రేషన్ చేయించుకుని అలాగే పట్టాదారు పాసు పుస్తకం పొంది సర్వహక్కులు ఉన్నా కూడా మీరు దళితులు మీకు ఎవరు సహకరించరు. మీ బతుకులు ఇంతే అని వారిపై దౌర్జన్యంగా బెదిరింపులకు దిగుతూ కొన్న భూమిని ఆక్రమించుకొని సాగు చేసుకుంటున్నారు. ఈ అన్యాయాన్ని అరికట్టడానికి దళిత గిరిజన ప్రజా సంఘాల నాయకుల ఆధ్వర్యంలోపై అధికారులకు ఈ సమస్య పరిష్కారం చేయవలసిందిగా లేనిపక్షంలో దళిత గిరిజన ప్రజా సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆర్డీఓ ఆఫీస్, ఎంఆర్ఓ ఆఫీస్, పోలీస్ స్టేషన్‌లో దగ్గర నిరాహార దీక్ష చేయడానికి ఏ మాత్రం వెనకాడబోమని దళిత సర్పంచు మా సోదరుడు వన్నూరుస్వామికి వారి కుటుంబానికి రెండు మూడు రోజులలో తగిన న్యాయం చేయని యెడల పెద్ద ఎత్తున ఉద్యమం చేయడానికి కార్యాచరణను సిద్ధం చేసుకుంటామని ఇందు మూలంగా అందరి అధికారులకు తెలియజేయడమైంది. ఈ కార్యక్రమంలో దళిత గిరిజన సంఘాల నాయకుడు, చలిమప్ప, సంఘం నాయకులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు బ్యాగులు, టెస్టుబుక్కులు పంపిణీ....

**కణేకల్లు, జూలై 31 ప్రభాతవార్త:**



పుస్తకాలను అందిస్తున్న ప్రిన్సిపాల్ ఆంజినేయులు

మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు ప్రిన్సిపాల్ ఆంజినేయులు ఆధ్వర్యంలో విద్యార్థులకు బుధవారం టెస్టు బుక్కులు, నోటుబుక్కులు, బ్యాగులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చదువు ఎంతో ప్రాముఖ్యమైనదని చదువు వలన జ్ఞానం, జీవితంలో మనం ఎలా బ్రతకాలన్నది నేర్పిస్తుందన్నారు. విద్యార్థులు చదువు కష్టం అనుకోకుండా ఇష్టంతోనే చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆయన కోరారు. విద్యాతో తల్లిండ్రులు కూలీ పనులకు పోయి తమ పిల్లలను చదివిస్తున్నారని, మరి వారి ఆశయాలను అడియాశాలుగా చేయకుండా శ్రద్ధగా చదవాలన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు రామాంజినేయులు, వెంకటేశులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్పస్వామికి అషాడం ప్రత్యేక పూజలు...

**కణేకల్లు, జూలై 31 ప్రభాతవార్త:**



స్వామివారికి పూజలు నిర్వహిస్తున్న అర్చకులు....

మండల కేంద్రం చెరువుకట్ట రోడ్డులో వెలసిన శ్రీ అయ్యప్పస్వామి దేవాలయం నందు అషాడం చివరి బుధవారం సందర్భంగా అయ్యప్ప స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు ఆలయ అధ్యక్షులు నాగభూషణం తెలిపారు. ఈ సందర్భంగా శ్రీ అయ్యప్పస్వామికి ఉదయాన్నే గంగపూజ, పంచామృత అభిషేకం, నైయి అభిషేకం, మంత్రపుష్పం తదితర పూజలు నిర్వహించి సాయంత్రం అయ్యప్ప స్వామి మూలవిరాట్ విగ్రహాన్ని మేళ తాళాలతో భజనలతో శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయం చుట్టూ ప్రాకారోత్సవం నిర్వహించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం తీర్థ ప్రసాదం వినియోగించినట్లు ఆలయ అర్చకులు వినయ్‌స్వామి తెలిపారు.

## 12సంవత్సరాల సమస్యను తీర్చిన ఎన్డీఏ ప్రభుత్వం....

**రాయదుర్గం, జూలై 31 ప్రభాతవార్త:**



పారిశుద్ధ్యం పనులు చేయిస్తున్న తెదేపా నాయకులు...

పట్టణంలోని వివిధ వార్డుల్లో ఎక్కడిక్కడే పారిశుద్ధ్యం పడకవేయడంతో మున్సిపల్ అధికారుల సహకారంతో 18వ వార్డు పరిధిలోని అన్నక్యాంటిన్ బ్యాక్‌సైడ్ ఉన్న గత 12సంవత్సరాలుగా అభివృద్ధి లేక,పారిశుద్ధ్యం పనులు చేయలేక నిర్లక్ష్యంగా ఉన్న ప్రాంతాన్ని స్థానిక ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు సహకారంతో మట్టి రోడ్డును ఏర్పాటుచేసి పట్టణాధ్యక్షుడు రాజు జెసిబి సహాయంతో మట్టి కాంట్రాక్టర్ పనులు చేపట్టారు. బస్టాండ్ ప్రాంతం అభివృద్ధి చెందడానికి డ్రైన్ పూడిక తీయడం, పారిశుద్ధ్యం పనులు చేయడం జరిగిందని సామాజిక కార్యకర్త బిఎం.నాదల్ తెలిపారు. దీంతో వార్డు ప్రజలు మున్సిపల్ అధికారులకు మరియు తెదేపా నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో 18వ వార్డు ఇన్‌చార్జ్ వేణు, 17వ వార్డు ఇన్‌చార్జ్ కొలిమి కర్రన్న, మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలను సందర్శించిన ఎమ్మెల్యే



అంగన్వాడీలో రికార్డులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే

**బుక్కపట్నం జూలై 31 ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని స్థానిక ప్రాథమిక పాఠశాలలో పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి సందర్శించారు.ఈ సందర్భంగా వంటగదిని తాగునీటి కుళాయిలను పరిశీలించారు.చిన్నపిల్లల ఆరోగ్యం దృష్ట్యా వాటిని శుభ్రంగా ఉంచవలసినదిగా సూచించారు.అనంతరం పాఠశాలలోని తరగతి గదులను సందర్శించి విద్యార్థులతో ముచ్చటించారు.వారితో సరదాగా మాట్లాడుతూ విద్య యొక్క ఆవశ్యకతను వారికి వివరించారు అనంతరం అక్కడే ఉన్న అంగన్వాడీ టీచర్లను పిల్లలకు అందిస్తున్న పోషకాహారం గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు.విద్యార్థుల పేర్లు అడిగి వారి ఇష్టాలు అభిరుచులు భవిష్యత్‌లో ఎంకావాలి అనుకుంటున్నారో అడిగితెలుసుకున్నారు. అనంతరం సత్యసాయి బాబా ఎనిమిదవ తరగతిలో తన పేరును నమోదు చేసుకున్న రిజిస్టరును పరిశీలించారు.సత్యసాయి బాబా నడయాడిన పవిత్ర ప్రదేశానికి తను మొదటి మహిళా ఎమ్మెల్యేగా ఉండటం తన అదృష్టంగా భావిస్తుందని ఆమె పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## నేడు ప్రభుత్వ పాఠశాలలో స్కూల్ మేనేజ్మెంట్ కమిటి ఎన్నిక

**కొత్తచెరువు జూలై 31 ప్రభాతవార్త**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమగ్ర శిక్ష ఆదేశాల మేరకు 2024-25 విద్యా సంవత్సరానికి సంబందించి రాష్ట్ర ప్రభుత్వం అన్ని ప్రభుత్వ పాఠశాలలో ఆగస్టు 1వ తేదీన స్కూల్ మేనేజ్మెంట్ కమిటి ఎన్నికలు నిర్వహించాలని మండల విద్యాశాఖ అధికారులను జిల్లా విద్యాశాఖ అధికారి యు మీనాక్షి సూచించారు.గతంలో ఉన్న పేరెంట్స్ కమిటీను స్కూల్ మేనేజ్మెంట్ కమిటీగా మార్పు చేయడం జరిగింది ప్రైవేటు అన్ ఏడెడ్ పాఠశాల మినహ అన్ని ప్రభుత్వ పాఠశాలలో స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ ఎన్నికలు నిర్వహించాలన్నారు.వీటికి సంబంధించిన విధి విధానాలు శ్రీసత్యసాయి జిల్లా బ్లాగ్ స్పాట్ వెబ్సైట్ నందు కలవని తెలిపారు.

## పెన్షన్ల పంపిణీలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలి

**-టిడిపి జిల్లా అధ్యక్షులు వెంకటశివుడుయాదవ్**

**గుత్తి, జూలై 31 ప్రభాతవార్త**



టిడిపి జిల్లా అధ్యక్షులు మాట్లాడుతున్న దృశ్యం

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగాచేపట్టిన ఇంటింటా సామాజిక పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో టిడిపి నాయకులు తప్పనిసరిగా హాజరు కావాలని ఆ పార్టీ పార్లమెంట్ జిల్లా అధ్యక్షులు వెంకటశివుడుయాదవ్ పేర్కొన్నారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మండల, పట్టణ, డివిజన్ వార్డు అధ్యక్షులు క్లస్టర్, యూనిట్‌బూత్ ఇన్‌చార్జ్‌లు తప్పనిసరిగా ఆయా సచివాలయాల పరిధిలోని కార్యక్రమంలో పాల్గొని ప్రభుత్వం లబ్దిదారులు అందిస్తున్న సేవల గురించి వివరించాలన్నారు. పెంచిన పెన్షన్ల గురించి వారికి అవగాహన కల్పించాలన్నారు. జిల్లా పరిధిలో ఎంపిలు, ఎమ్మెల్యేలు తమ నియోజకవర్గాల్లో ఈ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టాలని ఆయన సూచించారు.

## విధి నిర్వహణ పట్ల ఆయన సేవలు అభినందనీయం



రిటైర్డ్ ఉద్యోగిని సన్మానిస్తున్న దృశ్యం

**గుత్తి, జూలై 31 ప్రభాతవార్త**

పాఠకుల సౌకర్యార్థం, విద్యార్థులకు పోటీ పరీక్షల నిమిత్తం వివిధ పుస్తకాలను అందుబాటులో వుంచుతూ విధి నిర్వహణ పట్ల ఆయన చేసిన సేవలను అభినందనీయమని రాష్ట్ర గ్రంథాలయ సంస్థ ఉద్యోగుల రాష్ట్ర కార్యదర్శి కంబన్న, సహాయ కార్యదర్శి శ్రీనివాసులు, తదితరులు పేర్కొన్నారు. చెట్నేపల్లి గ్రంథాలయ అధికారి వేణుగోపాల్‌నాయుడు పదవీవిరమణ సందర్భంగా అభినందనసభను బుధవారం ఉద్యోగుల సంఘం జిల్లా కార్యదర్శి రామాంజినేయులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనను శాలువాలు, పూలమాలలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పెద్దవడుగూరు, శింగనమల, కొనకొండ్ల, చెట్నేపల్లి గ్రంథాలయ అధికారులు వెంకటేశ్వర్లు, కృష్ణ, ఆదిలక్ష్మి, హేమలత, సుబ్బన్న, తదితరులు పాల్గొన్నారు.

## సిఎం భద్రతాఅధికారిని కలిసిన టిడిపి నేతలు

**గుత్తి, జూలై 31 ప్రభాతవార్త**



సిఎం భద్రతా అధికారిని టిడిపి నేతలు కలిసిన దృశ్యం

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రధాన భద్రతాఅధికారి సురేష్‌ను బుధవారం స్థానిక టిడిపి నేతలు కలిశారు. మడకశిర నియోజకవర్గం గుండుమల గ్రామంలో గురువారం ఇంటింటా ఫించన్ల పంపిణీ కార్యక్రమంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పాల్గొననున్న నేపథ్యంలో భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షించే నిమిత్తం ఆయన వెళుతున్నారు. ఈ సందర్భంగా స్థానిక గుత్తికోట రైల్వే స్టేషన్‌లో తెలుగుయువత మండల కన్వీనర్ సుధాకర్‌నాయుడు, పార్టీ మాజీ అధ్యక్షులు నరేంద్రచౌదరి, తదితరులు ఆయనను కలిసి జ్ఞాపిక అందచేశారు.

## స్పాట్ అడ్మిషన్‌కు 11మంది విద్యార్థులు చేరిక....

**రాయదుర్గం, జూలై 31 ప్రభాతవార్త:**



పట్టణంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో బుధవారం స్పాట్ అడ్మిషన్ల ప్రక్రియ చేపట్టినట్లు కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసులు విలేఖర్లకు తెలిపారు. అందులో భాగంగా 11మంది విద్యార్థులు కళాశాలలో అడ్మిషన్లు పొందినట్లు ఆయన పేర్కొన్నారు. 9మంది మెకానిక్, ఇద్దరు సివిల్ కోర్సుల్లో అడ్మిషన్లు పొందారన్నారు. ఉదయం 10గంటల నుండి సాయంత్రం 4గంటల వరకు స్పాట్ అడ్మిషన్లు నిర్వహించినట్లు ఆయన పేర్కొన్నారు.

## విద్యాభివృద్ధిలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకం - డిఇఓ మీనాక్షి



కార్యక్రమంలో మాట్లాడుతున్న డిఇఓ మీనాక్షి

**లేపాక్షి, జూలై 31 ప్రభాతవార్త**

నేటి సమాజంలో విద్యాభివృద్ధిలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని డిఇఓ మీనాక్షి పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రమైన లేపాక్షిలోని జవహర్ నవోదయ విద్యాలయంలో గౌరిగానిపల్లి పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాడు ఆదినారాయణ పదవీవిరమణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎంఇఓ నాగరాజు అధ్యక్షతన జరిగిన సమావేశంలో డిఇఓ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధ్యాయులు విద్యార్థులు భవితవ్యాన్ని చక్క దిద్దాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై వుందన్నారు. నిరంతరం విద్యార్థుల అభివృద్ధి కోసం పాటుపడిన ఉపాధ్యాయుల్లో ఆదినారాయణ ఒక్కరని పేర్కొన్నారు. తాను ఏ పాఠశాలలో పనిచేసినా ఆ గ్రామ ప్రజలచే మన్ననలు పొందాలని తెలిపారు. ఏ ఉపాధ్యాయుడు అయితే చక్కటి విద్యను విద్యార్థులకు అందిస్తారో జీవితకాలం ఆ ఉపాధ్యాయుడి సేవలను విద్యార్థులు గుర్తించుకుంటారని డిఇఓ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఇఓలో నాగరాజు, ఎంఇఓ-2 కుళ్లాయప్ప, సాల్మన్‌రాజ్, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## మంచి మార్కులు సాధించిన విద్యార్థినికి ఆర్థిక సహకారం అందజేత



విద్యార్థికి చెక్కు అందచేస్తున్న వైకాపా మండల కన్వీనర్ నారాయణస్వామి

**లేపాక్షి, జూలై 31 ప్రభాతవార్త**

మండలంలోని చోళసముద్రం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి ఫలితాల్లో మంచి మార్కులు సాధించిన విద్యార్థినికి 10 వేల రూపాయల చెక్కును వైసిపి మండల కన్వీనర్ నారాయణస్వామి అందచేశారు. ఈ సందర్భంగా బుధవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతంలో పాఠశాలలో జరిగిన సమావేశాల్లో తాను ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు 10 వేల రూపాయలను అందచేస్తానని ప్రకటించడం జరిగిందని ఇందులో భాగంగానే పాఠశాలలో మంచి మార్కులు సాధించిన ఉప్పరపల్లి గ్రామానికి చెందిన హిమబిందుకు 10 వేల రూపాయల ప్రోత్సాహక బహుమతి అందచేయడం జరిగిందన్నారు. అనంతరం పాఠశాల ప్రాంగణంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఆయన చేపట్టారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్, సి.కిష్టప్ప, పిసి మోహన్, శ్రీనివాసులు, అనిల్‌కుమార్, ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

## పరిశ్రమ- విద్యాపరమైన భాగస్వామ్యంను పెంపొందించడమే లక్ష్యం



సమావేశంలో మాట్లాడుతున్న యూనివర్శిటీ అధ్యాపకులు.

**గోరంట్ల జూలై 31 ప్రభాతవార్త**

పరిశ్రమ-విద్యాపరమైన భాగస్వామ్యం ను పెంపొందించడమే లక్ష్యంగా వినూత్న స్టార్టప్ ప్రో వైస్‌ఛాన్సలర్ డాక్టర్‌అనురాధధర్ తెలిపారు. మండలంలోని భరతీయ ఇంజనీరింగ్ సైన్స్ అండ్ టెక్నాలజీ ఇన్నోవేషన్ యూనివర్సిటీ బిర్లా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్(బిట్స్) పూర్వ విద్యార్థులచే స్థాపించబడిన ఒక వినూత్న స్టార్టప్ అయిన నెక్స్ వేవ్‌తో సహకారాన్ని ప్రకటించడానికి శ్రీకారం చుట్టారన్నారు.ఈ సహకారం పరిశ్రమ - విద్యాపరమైన భాగస్వామ్యాలను లక్ష్యంగా చేసుకుంది.ఇది ఈ ప్రాంతంలో సాంకేతిక పురోగతులు మరియు వ్యవస్థాపక వృద్ధిని పెంచుతుందన్నారు. ఈ భాగస్వామ్యంలో విశ్వ విద్యాలయం మొక్క ఆవిష్కరణ పర్యావరణ వ్యవస్థను మెరుగుపరుస్తుందన్నారు.విద్యార్థులు మరియు అధ్యాపకులకు అత్యాధునిక వనరులు మరియు వాస్తవ ప్రపంచ పరిశ్రమ అనుభవానికి ప్రాప్యతను అందిస్తుందన్నారు.బెస్ట్ ఇన్నోవేషన్ యూనివర్శిటీతో కలిసి పనిచేయడం మరియు తదుపరి తరం ఆవిష్కర్తలు మరియు వ్యవస్థాపకఉల అభివృద్ధికి తోడ్పడటం మాకు గర్వకారణం అని నెక్స్ వేవ్ అని ఆశాభావం వ్యక్తం చేశారు.సంస్థలకు మరియు విస్తృత సమాజానికి ప్రయోజనం చేకేర్చే ఫలవంతమైన భాగస్వామ్యానికి నాందిగా ఈ సమావేశం నిర్వహించారు.

## అధ్యక్ష ఎన్నిక చెల్లదు,పాత కమిటీ కొనసాగుతుంది

**పుట్టపర్తి రూరల్ జూలై 31 ప్రభాతవార్త**

ఇటీవల వడ్డెర సంగం జిల్లా అధ్యక్షుని ఎన్నుకున్నట్లు పత్రికలలో ప్రకటనలు ఇచ్చుకున్నారని,ఆ ఎన్నిక చెల్లదని పాత కమిటీ యధావిధిగా కొనసాగుతుందని సంఘ సభ్యులు పలువురు పేర్కొన్నారు.శ్రీసత్యసాయి జిల్లా వడ్డెర సంఘం కార్యవర్గ సభ్యులు సమావేశం బుధవారం పుట్టపర్తిలో నిర్వహించారు.ఈ సమావేశంలో సంఘ సభ్యులు మాట్లాడుతూ రెండు సంవత్సరాల నుండి రిజిస్ట్రేషన్ నెంబర్48484451/2022 కమిటీ నడుస్తుందని,ఇటీవల కొంతమంది సంఘ సభ్యులు అనుమతి లేకుండా కొత్త సభ్యుని ఎన్నుకున్నట్లు,ఈ నెల 26వ తేదీన కొందరు కులస్తులు కుల సంఘంలో చిచ్చులేపేకి యత్నించారని పాలకవర్గంలో హోదా కలిగిన వ్యకులను తొలగించే క్రమంలో పాటించాల్సిన నియమ నిబంధనలు విస్మరించి ఏకపక్ష ధోరణితో జిల్లా సంఘం అధ్యక్ష బాధ్యతలను నిర్వహిస్తున్న జరిపిటి కృష్ణమూర్తి జిల్లా సంఘం గౌరవాధ్యక్షులు సిమెంట్ పోలన్నను ఈసి మెంబర్లు వెంకటరమణ,శ్రీనివాసులును తొలగిస్తున్నట్లు వీరే కార్యలయంలో సంతకాలు చేసి అధ్యక్షుని మార్పుకు ప్రయత్నించారని తెలిపారు.ఈ కార్యక్రమంలో రిజిష్టర్ కార్యాలయంలో బుధవారం రికార్డులను పరిశీలించి వారి సంతకాలను సరిపోల్చడంతో సిబ్బంఇని తప్పుదోవ పట్టించేందుకు ప్రయత్నించారని అర్ధమైందని తెలిపారు.ఈ సందర్భంగా సంఘం సభ్యులు సిమెంట్ పొలన్న,బోయ మల్లికార్జున,కే వెంకటరమణ,జయమ్మ,నూతన అధ్యక్షుని ఎన్నిక చెల్లదని వాపోయారు.



రిజిస్టరు కార్యలయం వద్ద వడ్డెర సంఘం నాయకులు

## జీవితంలో ప్రతి ఉద్యోగికి పదవీవిరమణ తప్పనిసరి



మాట్లాడుతున్న మాజి మంత్రి పల్లె రఘునాథ్‌రెడ్డి

**పుట్టపర్తి రూరల్ జూలై 31 ప్రభాతవార్త**

జీవితంలో ప్రతి ఉద్యోగికి పదవీవిరమణ తప్పనిసరి అని మాజి మంత్రి పల్లె రఘునాథ్‌రెడ్డి పేర్కొన్నారు.పుట్టపర్తిత మండల పరిధిలోని పెదపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పనిచేసిన ప్రధానోపాధ్యాయుడు రామచంద్రారెడ్డికి బుధవారం నిర్వహించిన పరవీవిరమణ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.సమాజంలో గురువుకే ప్రత్యేక గౌరవం,గుర్తింపు ఉందన్నారు.అన్ని వృత్తుల్లో కంటే ఉపాధ్యా వృత్తికి ఎంతో గౌరవం ఉంటుందన్నారు.విద్య నేర్చుకున్న శిష్యుడు జీవితంలో ఏ ఉన్నత స్థాయిలో ఉన్నప్పటికి గురువు దగ్గర మాత్రమే లేచి నిలబడే స్థానం ఉంటుందని తెలిపారు.తాను సామన్య కుటుంబం నుండి వచ్చిబాగా చదువుకొని ఒక విద్యావంతుడిగా ఎన్నో విద్యాసంస్థలు స్థాపించి ఎంతో మందికి విద్యా నేర్పినట్టు గుర్తుచేశారు.ఈ కార్యక్రమంలో పుట్టపర్తి ఎంపిపి ఏవి రమణారెడ్డి, ఎంఈఓ ప్రసాద్ రిటైర్డ్ ఎంఈఓలు సుబ్రమహ్యం,భాస్కర్‌రెడ్డి,ఉన్నత పాఠశాలసిబ్బంది తెలుగుదేశంనాయకులు రామాంజినేయులు, విజయ్‌కుమార్, శ్రీరామ్‌నాయక్,శ్రీరామ్‌రెడ్డి,ప్రజాప్రతినిధులు, పాల్గొన్నారు.

## బాలికల గురుకులంలో మౌళిక వసతులకు నిధులు మంజూరు చేయండి

**- మంత్రి పయ్యావుల కేశవ్‌ను కోరిన ప్రిన్సిపాల్, సిబ్బంది**



మంత్రి పయ్యావుల కేశవ్‌కు వినతిపత్రం అందిస్తున్న బి.ఆర్.అంబేద్కర్ సాంఘిక సంక్షేమ బాలికల గురుకులం ప్రిన్సిపాల్ ఎన్.సునీత తదితరులు

**ఉరవకొండ, జూలై 31 ప్రభాతవార్త**

పట్టణంలోని శివరామిరెడ్డి కాలనీలోగల డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో మౌళిక వసతుల కల్పనకు నిధులు మంజూరు చేయాలని రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాలశాఖ మంత్రి పయ్యావుల కేశవ్‌ను గురుకులం ప్రిన్సిపాల్ ఎన్.సునీత విన్నవించారు. జిల్లా కేంద్రం అనంతపురంలోని రాంనగర్‌లోగల మంత్రి నివాసంలో మంత్రిను వైస్ ప్రిన్సిపాల్ ఎం.జయమ్మ, మలేరియా సబ్ యూనిట్ అధికారి బి.కోదండరామిరెడ్డి తోపాటు కలిసిన ప్రిన్సిపాల్ గురుకులంలో నెలకొన్న వివిధ సమస్యలను మంత్రి దృష్టికి తెచ్చారు. గురుకులంలో 568 మంది విద్యార్థినులు చదువుకొంటున్నారని డ్రైనేజీ సమస్య తీవ్రంగా ఉందని నూతన డ్రేనేజీ నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరారు. మంగళవారం జిల్లా కలెక్టర్ గురుకులాన్ని సందర్శించగా సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని మంత్రికు వివరించారు.

## రాయంపల్లి సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్‌ను విధుల నుండి తొలగించండి

**- మంత్రి పయ్యావుల కేశవ్‌కు వ్యాసాపురం సర్పంచ్ కె.సీతారాములు వినతి**



మంత్రి పయ్యావుల కేశవ్‌కు వినతిపత్రం అందిస్తున్న వ్యాసాపురం గ్రామ సర్పంచ్ కె.సీతారాములు

**ఉరవకొండ, జూలై 31 ప్రభాతవార్త**

రాయంపల్లి గ్రామం సచివాలయంలో వెల్ఫేర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న పి.విశ్వనాథ్ భారీగా అవకతవకలకు పాల్పడుతున్నారని ఆయన్ను వెంటనే విధుల నుండి తొలగించాలని రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాలశాఖ మంత్రి పయ్యావుల కేశవ్‌ను వ్యాసాపురం గ్రామ సర్పంచ్ కె.సీతారాములు విన్నవించారు. జిల్లా కేంద్రం అనంతపురంలోని ఆర్అండ్‌బీ అతిధిగృహంలో బుధవారం రెండవరోజు కొనసాగిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో మ ంత్రిను గ్రామస్థులతోపాటు కలిసిన సర్పంచ్ ఈ మేరకు వినతిపత్రం అందజేశారు. సర్పంచ్ కె.సీతారాములు మాట్లాడుతూ 03-10-2023 నుండి 2024 వరకు వెల్ఫేర్ అసిస్టెంట్ పి.విశ్వనాథ్ వైఎస్సార్‌సీపీ నాయకుల మాటలువిని 50 మంది టీడీపీ మద్దతుదారుల పింఛన్లను తొలగించాడన్నారు. కొత్త పింఛన్ ఇవ్వాలంటే ప్రజలతో 5వేల నుండి 10వేల రూపాయలు వరకు వసూళు చేశాడన్నారు. అతనిపై వెంటనే చర్యలు తీసుకొని విధుల నుండి తొలగించాలని మంత్రిను కోరారు.

## సమస్యలు పరిష్కరిస్తాం - ఎంపిపి



మాట్లాడుతున్న ఎంపిపి పెద్దన్న దృశ్యం

**బెలుగుప్ప, జూలై 31 ప్రభాతవార్త**

మండల కేంద్రంలో మండల పరిషత్ కార్యాలయంలో సాధారణ సర్వసభ్య సమావేశంలో ఎంపిపి పెద్దన్న మండలంలోని సమస్యలను పరిష్కరిస్తామని ఎంపిపి పెద్దన్న పేర్కొన్నారు. ఈ సమావేశానికి ఎంపిడిఓ సుబ్బరాజు, తహశీల్దారు హుస్సేన్‌పీరా, ఎంపిపి పెద్దన్న అధ్యక్షత వహించి సమావేశాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా అన్ని మండల స్థాయి ప్రభుత్వ స్థాయి అధికారులు మాట్లాడుతూ.. పోయిన ప్రభుత్వంలో సమస్యలు ఉన్నాయి, ఆ సమస్యలను ఈ ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి సమస్యలను పరిష్కరిస్తున్నామని తెలిపారు. అందులో భాగంగా ఉరవకొండ ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్, ఆర్థిక శాఖ మంత్రి అయినందున బెలుగుప్పమండలానికి రోడ్లు, బ్రిడ్జిలు, ఇండ్లు, అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేస్తారని, ఈ మండలాన్ని మరింత అభివృద్ధికి తీసుకెళ్తారని, తెలుగుదేశం జిల్లా కార్యదర్శి మల్లిఖార్జున తెలియజేశారు. అనంతరం పాఠశాలలు, విద్యార్థినీలకు ఉదయం 10 నుంచి 4 గంటల వరకు పోలీసు శాఖ వారు పాఠశాలలో వారు వెళ్లేంత వరకు రక్షణగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, వైఎస్ఆర్‌సిపి ఎంపిపి పుష్పవతి, ఎంపిటిసిలు, సర్పంచులు, తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

